www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 5 అక్టోబర్ 2024 5 పశ్చిమ గోదావరి

జలవనరుల శాఖ డిఇఇగా వెంకటనారాయణ

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం డివిజన్ జలవనరులశాఖ డిఇఇగా సిహెచ్.వెంకటనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకూ పోలవరం డిఇఇగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ డిఇఇగా పనిచేసిన సిహెచ్ వివిఎస్.సత్యనారాయణ పాలకొల్లు డ్రెయినేజ్ డివిజన్ డిఇఇగా బదిలీపై వెళ్లారు. డిఇఇగా బాధ్యతలు చేపట్టిన వెంకట నారాయణను జలవనరుల శాఖ సిబ్బంది అభినందించారు. ఈయన 2014 నుంచి 2019 వరకు ఇక్కడ జలవనరులశాఖ డిఇఇగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో శివారు భూములకు సాగునీటి ఇబ్బంది లేకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా డివిజన్లో ప్రధాన పంట కాలువలతో పాటు అన్ని పంట కాలువల ప్రక్షాళన ప్రథమ ప్రాధాన్యతగా చేపడతామన్నారు.

అపార నష్టం.. సగమే పరిహారం..!

జులైలో దెబ్బతిన్న పంటలకు దక్కని నష్ట పరిహారం
ఆగస్టులో నష్టానికే పరిహారం చెల్లింపు
అదేం లెక్కో అని ప్రశ్నిస్తున్న రైతులు
రెండు జిల్లాల్లో ఇంకా రూ.11 కోట్లు పరిహారం పెండింగ్
వెంటనే చెల్లించాలని రైతుల డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఆది నుంచి వరదలు, తుఫాన్లు అన్నదాతను వెంటాడుతున్నాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. నిబంధనల పేరుతో కోత పెట్టి అధికారులు వేసిన లెక్కలకు, దెబ్బతిన్న పంటలకు సంబంధం లేని పరిస్థితి ఉంది. లెక్కగట్టిన నష్టానికి సైతం పరిహారం పూర్తిగా చెల్లించకుండా సగమే విడుదల చేయడంపై రైతుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వెంటనే రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఖరీఫ్ ఆరంభంలోనే జులైలో పెద్దఎత్తున వరదలు విరుచుకుపడ్డాయి. దీంతో రెండు జిల్లాల్లో పెద్దఎత్తున పంటలు దెబ్బతింది. నాట్లు వేసి 30 రోజులు దాటలేదనే కారణంతో నష్టపరిహారం జాబితాలో దెబ్బతిన్న పొలాలను చేర్చలేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనేక వడపోతల అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో 12,952 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. రైతులకు రూ.పది కోట్లు వరకూ పరిహారం అందించాలని ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. ఏలూరు జిల్లాలో 350 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చి రూ.80 లక్షల వరకూ నష్టపరిహారం అందించాలని తేల్చారు. ఎంతోమంది రైతులు రెండోసారి నారుమడులు వేసి సైతం దెబ్బతిన్న పరిస్థితి ఉంది. రెండోసారి ఆగస్టు మొదటి వారంలో విరుచుకుపడిన వరదలు, వర్షాలకు రెండు జిల్లాల రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూసింది. పశ్చిమగోదావరి జిల్లాలో 8,546 ఎకరాల్లో నష్టం వాటిల్లగా, ఏలూరు జిల్లాలో 7,484 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. సెప్టెంబర్ 17వ తేదీ తర్వాత ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటనష్టం రైతులకు అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. ప్రకటించినట్లుగానే పంట నష్ట పరిహారం విడుదల చేసింది. ఆగస్టులో దెబ్బతిన్న పంటలకు సంబంధించి పశ్చిమగోదావరిలో రూ.8.90 కోట్లు, ఏలూరు జిల్లాలో దెబ్బతిన్న పంటలకు సంబంధించి రూ.6.50 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసింది. జులైలో నష్టపోయిన పంట నష్టపరిహారం విడుదల చేయలేదు. దీంతో పంటనష్ట పరిహారం జమవుతుందని ఆశించిన రైతులు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ముందుగా దెబ్బతిన్న పంట నష్టపరిహారం విడుదల చేయకుండా, తర్వాత దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం విడుదల చేయడం ఏమిటో ఏఒక్కరికీ అర్థం కావడం లేదు. కొంతమంది రైతులకు జమై, మరికొంతమంది రైతులకు పరిహారం జమ కాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెంటనే పంట నష్టపరిహారం విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పంట నష్టపోయిన రైతాంగంలో కౌలురైతులే అత్యధికంగా ఉన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసే కౌలురైతులకు ఎంతోగానో ఉపయోగపడుతుంది. జులైలో దెబ్బతిన్న పంటల నష్టపరిహారం సైతం కొద్దిరోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతుండటంతో రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

కోలుకోలేని దెబ్బ

ఖరీఫ్ సాగు ఆరంభం నుంచి అన్నదాతకు దెబ్బమీద దెబ్బ అన్నట్లు పరిస్థితి తయారైంది. వరుసగా రెండు సార్లు విరుచుకుపడిన ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. 33 శాతానికిపైగా దెబ్బతిన్న పంట పొలాలను మాత్రమే అధికారులు నష్ట జాబితాలోకి తీసుకున్నారు. దీంతో వేలాది ఎకరాల్లో పంటను కోల్పోయిన రైతులకు చిల్లిగవ్వ పరిహారం అందని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఎంతోమంది కౌలురైతులు పెట్టుబడులు కోల్పోయి అప్పులు పాలైన పరిస్థితి రెండు జిల్లాల్లోనూ నెలకొంది. ఒకవైపు కౌలురైతులకు బ్యాంకులు పంటరుణాలు ఇవ్వడం లేదు. మరోపక్క దెబ్బతిన్న పంటలకు పరిహారం అందడం లేదు. దీంతో సాగుభారమై రైతులు నలిగిపోతున్నారు. పంటనష్టం నమోదు నిబంధనలు మార్చి రైతులకు న్యాయం చేయాలని అన్నదాత కోరుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో కోలుకోలేని దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలబడితేనే అన్నదాతకు న్యాయం జరుగుతోంది.

ఉచిత ఇసుక అమలు కోరుతూ ఆందోళనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ఉచిత ఇసుక వెంటనే అందించాలి

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళనలు

ప్రజాశక్తి - పెనుగొండ

టిడిపి కూటమి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా ఉచిత ఇసుక విధానాన్ని తక్షణం అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్ధాంతం గ్రామంలో రావిచెట్టు సెంటర్ వద్ద ఇసుక ర్యాంపు రోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి సర్నీడు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తమైన విధానాలతో భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేసిందన్నారు. లారీ, ట్రాక్టర్ల ఓనర్లు, కార్మికులు పనులు కోల్పోయారన్నారు. ప్రభుత్వం స్వయంగా నిర్మిస్తామన్న ఇంటి నిర్మాణాలను కూడా అయోమయంలో పడేశారన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన ఉచిత ఇసుక విధానాన్ని అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇసుక అందుబాటులో లేక తాపీ, వడ్రంగి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, రాడ్ బెడ్డింగ్, వెల్డింగ్ వంటి 50 రకాల లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రవాణా మీద ఆధారపడిన లారీ, ట్రాక్టర్ వంటి ట్రాన్స్‌పోర్ట్‌పై వేలాది మంది ఆధారపడ్డారని తెలిపారు. అప్పులు చేసి వాహనాలు కొనుగోలు చేసిన ఓనర్లు వడ్డీలు, వాయిదాలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌పోర్ట్‌లో పని చేసే వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. గోదావరి నిండా పుష్కలంగా ఇసుక ఉందన్నారు. అయితే ఆ ఇసుక ప్రజలకు అందకపోవడం అన్యాయమన్నారు. బంగారమైనా దొరుకుతుందిగానీ ఇసుక మాత్రం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. భవననిర్మాణ, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులను ఆదుకోవాలని, తక్షణం ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి కార్మికులకు గోరుచుట్టుపై రోకలిపోటులా పరిణమించిందన్నారు. ఉచిత ఇసుక తక్షణం అందించి ప్రజలను, కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, చింతకాయల బాబురావు, కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, పి.వి.ప్రతాప్, బి.వాసుదేవ రావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, ఎం.వైకుంఠరావు, గొర్ల రామకృష్ణ, ముచ్చర్ల త్రిమూర్తులు, ఇసుక బంటా సంఘం అధ్యక్షులు మామిడిశెట్టి శ్రీనివాసరావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నక్కా సత్యనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు త్రిమూర్తులు పాల్గొన్నారు.

వేల్పూరులో..

తణుకు రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బళ్ల చినవీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వేల్పూరు ప్రధాన కూడలిలో నిరసన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సుంకర రత్నమాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలనలో ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కష్టంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇసుక దందా కొనసాగుతుందని, ఇసుక కోసం దళారీలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అధిక ఆదాయాన్నిచ్చే మద్యం పాలసీపై ఉన్న శ్రద్ధ లక్షల కుటుంబాలకు ఆధారమైన ఇసుక సరఫరాలో లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అందరికీ ఉచితంగా ఇసుక లభించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు అంబటి రామకృష్ణ, యూనియన్ అధ్యక్షులు ఎర్ర మల్లికార్జునరావు, తిరునాథం వెంకటేశ్వరరావు, వాడపల్లి శరవన్ గణేష్, యాతం పెద్దిరాజు, దున్నేరుద్ర నాగేశ్వరరావు, ఆనందం గంగాధర్ రావు, విపర్తి రవీంద్ర, పిల్లి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

అడ్వకేట్ యాక్టు అమెండ్‌మెంట్ బిల్లును ఆపాలి

ఐలు ఆధ్వర్యాన న్యాయవాదుల ఆందోళన

ప్రజాశక్తి - తణుకు

నినదిస్తున్న న్యాయవాదులు

అడ్వకేట్ యాక్టు అమెండ్‌మెంట్ బిల్లు-42ను నిలుపుదల చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం ఐలు ఆధ్వర్యంలో న్యాయవాదులు తణుకు బార్ అసోసియేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో నిర్లక్ష్యం చేయడం వల్లగాని, కేసు వాదించడంలోగాని నష్టం వాటిల్లితే కక్షిదారుడు న్యాయవాదిపై బార్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేసేలా ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. అయితే కొత్తగా ప్రతిపాదిత చట్టం వల్ల న్యాయవాదిపై క్రిమినల్ కేసు పెట్టవచ్చునని, న్యాయవాదిని జైలుకు పంపవచ్చునని, నష్టపరిహారం వసూలు చేసేలా కొత్త యాక్టు ఉందని తెలిపారు. ఇది దుర్మార్గంగా రూపొందించిన యాక్టు అని విమర్శించారు. కనీసం ఐదు వకల్తాలు గాని, 12 ఫైల్స్‌గాని కలిగి ఉండాలని, లేని పక్షంలో ప్రాక్టీసుకు అనర్హుడని పేర్కొనడం దారుణమన్నారు. వేలాది మంది న్యాయవాదులు తమ వృత్తిలో అనేక ఒడిదుడుకులకు లోనవుతూ అనారోగ్యాలకు గురౌతున్నా ప్రభుత్వం కనీసం హెల్త్ ఇన్సూరెన్స్ కూడా కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి న్యాయవాదికీ ప్రభుత్వమే హెల్త్ ఇన్సూరెన్స్ కట్టాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.5 వేలు చొప్పున స్టయిఫండ్ ఇవ్వాలని, సీనియర్ న్యాయవాదులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అన్ని కోర్టుల పరిధిలోని మహిళా న్యాయవాదులకు విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, పొట్ల సురేష్, అనుకుల రమేష్, వెన్నపు సుధాకర్, ఎస్.లాజర్, బి.విక్టర్‌బాబు, ఎస్ఎ.బాజీ, ఆర్.శ్రీనివాసులు, చింతపల్లి నాగేశ్వరరావు, రాపాక ప్రభాకర్, ఆర్.రవికుమార్, ఏలూరు మోషే, బండి వెంకటేశ్వరరావు, పి.ధనుంజయ, పి.రాజేశ్వరి, రోషన్, ఏసుపాదం, ఎ.సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - భీమవరం

మాట్లాడుతున్న నిమ్మల రామానాయుడు

స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మెరుగైన అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం స్వర్ణాంధ్ర-2047లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్ 2024-2029 రూపొందించేందుకు సలహాలు, సూచనల స్వీకరణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు మెరుగైన వృద్ధిరేటును సాధించే లక్ష్యంతో విజన్ ప్లాన్‌ను రూపొందిస్తారని, దీనిలో భాగంగా జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను క్రోడీకరించి జిల్లా అభివృద్ధికి బాటలు వేసే సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రధానంగా వ్యవసాయం, ఆక్వా, కోకోనట్, సముద్ర తీర ప్రాంతంలో టూరిజం, టెంపుల్ టూరిజం తదితర అంశాలను బేరీజు వేసుకుని జిల్లా అభివృద్ధికి ఉత్తమ ప్లాన్ తయారు చేయాలన్నారు. సింగపూర్, మలేషియా, ఇండొనేషియా దేశాలలో కొబ్బరి ఒక ప్రధాన వనరుగా ఉందన్నారు. ఉదాహరణకు మటన్, చికెన్‌తోపాటు స్థానికంగా రొయ్యల వినియోగం పెరిగేందుకు రొయ్యలతో కొత్త కొత్త రకాల వంటకాల తయారీ, మార్కెటింగ్, కొబ్బరి పీచుతో ప్రత్యామ్నాయ ఉత్పత్తుల తయారీ, వ్యవసాయ పరిశోధనలో బియ్యం, నూక, తవుడు వంటి ఉత్పత్తులు కాకుండా కొత్తవి అన్వేషించి అమలులోకి తీసుకురావడం వంటివి ఆలోచన చేయాలన్నారు. టూరిజం అనగానే కొడైకెనాల్, ఊటీ గుర్తుకు వస్తాయని, దానికి మించి మన జిల్లాలో టూరిజం అభివృద్ధికి విస్తారమైన గోదావరి తీరం ఉందన్నారు. సహజ సహజసిద్ధమైన అందమైన తీర ప్రాంతం ఉందని, టూరిజంతోపాటుగా టెంపుల్ టూరిజాన్ని మిళితం చేసి అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా హోటల్స్, రెస్టారెంట్లు, స్థానిక ఉపాధి అవకాశాలు మెండుగా అభివృద్ధి చెందుతాయన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తొలుత వివిధ శాఖలు రూపొందించిన విజన్ ప్లాన్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణానికి విమానాశ్రయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగం పోటీపడి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఇటీవల వర్షాలు, వరదల కారణంగా రెండూ దెబ్బతిన్నాయని, వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసాపురం డివిజన్‌లో 19 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉందన్నారు. సముద్ర సంపదను మంచి రేటుకు అమ్ముకున్నప్పుడే మత్స్యకారుల జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. ఈ ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుచేస్తే మత్స్యకారులకు మంచి గిట్టుబాటు ధర వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, సిపిఒ ఎం.మోహనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు, కౌలు రైతులు, ఆక్వా, పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు.

ఫైడే

తారెత్తిస్తున్న ఎండలు..
ఉక్కబోతతో జనం ఉక్కిరిబిక్కిరి
రోగాల పాలవుతున్న ప్రజలు

ప్రజాశక్తి - ఆచంట



ఆచంటలో నిర్మానుష్యంగా ప్రధాన రహదారి

కొద్ది రోజుల నుంచి ఎండలు వేసవిని తలపిస్తూ జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి. ఉదయం 8 గంటలకే ఎండ ప్రభావం కన్పిస్తోంది. ఇక 11 గంటల నుంచి బయటికి రావాలంటే సలసల మాడిపోవాల్సిన దుస్థితి ఉంటోంది. మధ్యాహ్నం అయ్యే సరికి భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. దీంతో నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే రహదారులు మధ్యాహ్నం 12 గంటల నుంచి నిర్మానుష్యంగా మారుతున్నాయి. వారం రోజుల నుంచి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు సంభవిస్తున్నాయి. ఎండతోపాటు ఉక్కబోత తీవ్రంగా ఉంది. దీంతో ప్రజలు వేడిమిని తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులతోపాటు సైకిళ్లు, మోటారు సైకిళ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునేవారు, కార్మికుల అవస్థలు వర్ణనాతీతం. ఎండ వేడిమి పెరగడంతో విద్యుత్ వినియోగం పెరిగి లోఓల్టేజీ వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఓపక్క ఉక్కబోత, మరోపక్క వేడిమి ఉక్కిబిక్కిరి చేస్తున్న తరుణంలో ఫ్యాన్లు తిరగక, ఎసిలు పని చేయక జనం లబోదిబోమంటున్నారు

రీసర్వేపై గ్రామ సభలు నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

మాట్లాడుతున్న రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

భూముల రీసర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో రీసర్వే, ధాన్యం కొనుగోళ్లు, రేషన్ దుకాణాలపై ఆయన ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి మాట్లాడారు. జిల్లాలో రీసర్వే జరిగిన 174 గ్రామాల్లో గ్రామ సభలు ఈ నెల 15 నుండి 30వ తేదీ వరకు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా గ్రామసభల్లో భూయజమానులకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే తీసుకుని, వాటిని పరిష్కరించాలని కోరారు. జిల్లాలో ఇంకా 119 గ్రామాల్లో రీసర్వే పెండింగులో ఉందన్నారు. రీసర్వే చేయాల్సిన గ్రామాల్లో రీసర్వే చేయడానికి తగిన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలన్నారు. 2002-25కు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి జిల్లాలోని 20 మండలాల్లో ట్రైనింగ్ ప్రోగ్రాములను కస్టోడియన్లు, విఎఒలు, టిఎలు, డిఇఒలు, హెల్పర్లకు, రైస్‌మిల్లర్స్‌కు ఈ నెల 5వ తేదీ రెండో విడత ఉదయం మధ్యాహ్నం, తొమ్మిదో తేదీన మూడో విడత శిక్షణా తరగతులను నిర్వహించాలని ఆయా తహశీల్దార్లకు తెలిపారు. ప్రతి మిల్లర్ వద్ద నుండి 50 శాతం గోనె సంచులను ముందుగా తీసుకొని రైతు సేవా కేంద్రాల్లో భద్రపర్చాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిఎస్ఒ ఎన్.సరోజ, ఎఎస్ఒ ఎం.శివశంకర్, జిల్లాలోని తహశీల్దార్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తపాలా శాఖ కీలకమైంది

ప్రపంచ తపాలా దినోత్సవ వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న పోస్టల్ అధికారులు

కేంద్ర ప్రభుత్వ శాఖల్లో తపాలా శాఖ చాలా కీలకమైందని, పోస్టల్ శాఖలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ పొలమూరి రాజు అన్నారు. శుక్రవారం భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో శ్రీవిజ్ఞానవేదిక, తపాల శాఖ అధ్వర్యంలో ప్రపంచ తపాల శాఖ దినోత్సవ వేడుకల బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. స్విట్జర్లాండ్‌లోని బెర్న్‌లో 1874లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్(యుపియు) స్థాపనకు గుర్తుగా అక్టోబరు 9న స్థాపించబడిందన్నారు. ఈ నేపథ్యంలో 9 నుంచి 16వ తేదీ వరకు వారోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. పిఆర్ఒ సత్యనారయణ, సూపర్‌వైజర్ లెలిన్ పోస్టల్ విధివిధానాలను వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 38 ఏళ్లుగా తపాలా శాఖతో కలిసి వారోత్సవాలను నిర్వహిస్తామని, పోస్టల్ శాఖ ఉత్తర్వుల ప్రకారం భీమవరం శాఖతో కలిసి వేడుకలను నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు పోటీలు, స్టాంపులు, నాణేల ప్రదర్శన, 16న ఉత్తమ పోస్టల్ అధికారులకు సత్కారాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్‌కె.చాన్ భాషా, పెండ్యాల సరిత, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థులచే 'భీమవరం డిజిటల్స్' స్టార్టప్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ

భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్(సిఎస్‌డి) ఫైనల్ ఇయర్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న భీమవరం డిజిటల్ స్టార్టప్‌ను కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ గురువారం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను కూడా ఆయన విడుదల చేశారు. సిఎస్‌డి ఫైనలియర్ విద్యార్థులు ఎం.పృద్వీవర్మ, కె.సంజు, సిహెచ్.రవి కుమార్‌లు కలిసి 'భీమవరం డిజిటల్స్' అనే స్టార్టప్‌ను ప్రారంభించారు. ఈ డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్ ద్వారా డిజిటల్ అడ్వర్టైజింగ్, వెబ్‌సైట్ డెవలప్మెంట్, యాప్ డెవలప్మెంట్, సోషల్ మీడియా మార్కెటింగ్, కంటెంట్ రైటింగ్, డిజిటల్ కంటెంట్ క్రియేషన్ వంటి సేవలను అందించనున్నారు. భీమవరం పట్టణంలో ఈ సాంకేతిక సేవల ద్వారా స్థానిక వ్యాపార సంస్థలు తమ వ్యాపార వికాసాన్ని మరింత డిజిటలైజ్ చేసుకునే అవకాశాన్ని వ్యాపారులు పొందేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. దీనిని ప్రయోగాత్మకంగా భీమవరం బొంబే స్వీట్ సెంటర్ పైభాగాన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, డైరెక్టర్ ఎం.జగపతి రాజు, ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణం రాజులు మాట్లాడుతూ ఈ స్టార్టప్ ప్రారంభాన్ని ప్రశంసిస్తూ, విద్యార్థుల కృషి భవిష్యత్తులో మరింత ప్రేరణగా నిలుస్తుందన్నారు. వీరి ఆవిష్కరణ భీమవరం వ్యాపార రంగానికి సాంకేతిక మార్గం చూపిస్తోందన్నారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు విద్యార్థి దశలోనే స్టార్టప్ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు పృథ్వీవర్మ, సంజు, రవిని ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థి బృందం మాట్లాడుతూ భీమవరం డిజిటల్స్ ప్రారంభించడం మాకు ఒక గొప్ప అవకాశమని, స్థానిక వ్యాపారాలు డిజిటల్ రంగంలో మరింత ముందుకు వెళ్లేందుకు తాము సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్.గోపాలకృష్ణమూర్తి, సిఎస్‌డి విభాగం హెడ్ డాక్టర్ ఎం.సురేష్ బాబు పాల్గొన్నారు.

రంగోత్సవ్ సెలబ్రేషన్‌లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తణుకు

రంగోత్సవ్ సెలబ్రేషన్, ముంబై వారు నేషనల్ లెవెల్‌లో నిర్వహించిన కలరింగ్, స్కెచ్చింగ్, క్యారికేచర్, కార్టూన్ కాంపిటేషన్స్‌లో తణుకు భాష్యం స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీమన్నారాయణరెడ్డి తెలిపారు. కలరింగ్ కాంపిటేషన్‌లో 8వ తరగతి విద్యార్థిని బి.చందనప్రియ ట్రోఫీ గెలుపొందిందని తెలిపారు. 6వ తరగతి విద్యార్థిని ఎం.స్కందాకాంత్, 7వ తరగతి విద్యార్థులు కె.ధీరజ్‌శ్రీవిష్ణు, ఎం.కీర్తన, 9వ తరగతి విద్యార్థులు కె.అనుదీప్, ఎం.సుమ, శ్రీరమ్య స్వర్ణ పతకాలను, ఐదుగురు విద్యార్థులు రజత పతకాలను, ఐదుగురు విద్యార్థులు కాంస్య పతకాలను, ప్రశంసా పత్రాలను సాధించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జివి.పాండురంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణరెడ్డి

మురుగు నీరు అరికట్టాలని వినతి

నరసాపురం : వేములదీవి పంట కాల్వల్లో కలుస్తున్న మురికి నీరును అరికట్టాలంటూ శుక్రవారం ఆర్‌డిఒ దాసిరాజుకు సర్పంచి చాంబర్ మాజీ అధ్యక్షులు కూనపరెడ్డి రంగారావు వినతిపత్రం అందించారు. పట్టణంలోని చాలా డ్రెయినేజీల నీరు ఈ కాల్వలో కలవడం వల్ల ఇదే నీరును లక్ష్మణేశ్వరం ప్రాజెక్టులోకి ఎక్కిస్తున్నారన్నారు. సరైన పిల్టరెడ్లు లేకపోవడం వల్ల చాలామంది ప్రజలు కలుషిత నీరును తాగి, అనారోగ్యబారిన పడుతున్నారన్నారు. ఈనీరు కలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒకు విన్నవించారు. అంతేకాకుండా లక్ష్మణేశ్వరం గ్రామపంచాయతీ మంచినీటి చెరువుకు చుట్టూ పెన్సింగ్ లేనందున గతంలో ఆ చెరువులో అనేకమంది పడి చనిపోవడం, అనేక జంతువులు కూడా పడి చనిపోవడం జరిగిందన్నారు. అదే వాటర్‌ను అందరికీ సప్లయి చేయడం జరుగుతుందన్నారు. అందుచేత ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మంచినీటి చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

హెల్త్ న్యూట్రిషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని కాశిపాడులో శుక్రవారం స్థానికులకు న్యూట్రిషన్ ఫుడ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య సహాయకులు నామాలరాజు మాట్లాడుతూ ప్రతినెలా మొదటి శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే అదనపు ఆహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే వల్ల దోమలను నివారించవచ్చని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా చలిజ్వరం, దగ్గు, తలపోటు వంటివి ఉంటే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుమత్స సుబ్బరాజు, ఎఎన్ఎం వి.శివకుమారి, అంగన్వాడీ కార్యకర్త రత్నకుమారి, ఆశాలు వరలక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

రంగసాయికి సత్కారం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఇటీవల స్వచ్ఛత హీ సేవ ప్రభుత్వ కార్యక్రమంలో గాంధీజీ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్తమ సేవాతత్పరులకు, స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో సేవలు అందించిన వారికి ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డులను అందించారని సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎంఎల్ఎలు పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు), కనుమూరి రఘురామకృష్ణరాజు, పితాని సత్యనారాయణ, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా తాను ఉత్తమ సేవా అవార్డు పొందానని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండు వేల ఎకరాల్లో పంట నష్టం

మండల వ్యవసాయ అధికారి ప్రియాంక

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలో ఇటీవల వచ్చిన భారీ వర్షాలు, వరదలకు 2,084 ఎకరాలలో పంట మొత్తం నీట మునిగి, నూరు శాతం పనికిరాకుండా పోయిందని మండల వ్యవసాయ అధికారి ఎ.ప్రియాంక తెలిపారు. మండలంలో 3,984 ఎకరాలలో వరిపంట సాగుచేశారన్నారు. కాగా మరొక 1900 ఎకరాలలో వరి కొంతమేర పైకి కనిపిస్తోందని, మరికొన్ని రోజులు గడిస్తే తప్ప వరి పరిస్థితి చెప్పలేమన్నారు. కానీ ఆ వరి బతికినా ఉత్పత్తి మాత్రం భారీ స్థాయిలో పడిపోతుందని ఆమె అభిప్రాయపడ్డారు. చెరుకుమిల్లి, సిద్ధాపురం గ్రామాలలో అతి కొద్దిగా వరిచేలు పూర్తిగా బతికే అవకాశం ఉందని ఆమె తెలిపారు. మొత్తంమీద మండలంలో ఈదఫా సార్వా పంట 70 నుంచి 80 శాతంపైగానే ధాన్యం ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని అన్నారు.

సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో దసరా సంబరాలు

ప్రజాశక్తి - నరసాపురం

సంసిద్ధ ఇంటర్నేషన్ స్కూల్ చైర్మన్ వాసా శ్రీనివాస్ ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా హిందువుల ఆరాధ్య దేవత దుర్గాదేవిని మాతృమూర్తిగా భావించి, దేవతలుగా కొలిచే గౌరీమాతను, బాలత్రిపుర సుందరి, మహాలక్ష్మి, సరస్వతి, విజయలక్ష్మి వేషధారణలో విద్యార్థులు అలరించారు. అమ్మవారి నృత్యాలు, భరతనాట్యం, బతుకమ్మ, జానపద నృత్యాలతో ఎంతో వైభవంగా విద్యార్థులు దసరా ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ మెట్ల సురేష్ మాట్లాడుతూ ఈ దసరా పండుగ అందరికీ విజయాలు ఇచ్చే పండుగ, చదువుల తల్లి సరస్వతి దేవి, శుభ ఫలితాలు ఇవ్వాలని, అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలిపారు.

బ్రోమాడియోలోన్ మందు పంపిణీ

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో శుక్రవారం సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమం కోసం 60 కేజీల బ్రోమాడియోలోన్ అనే ఎలుకల మందు పంపిణీ చేసినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎ.జ్యోషిలా తెలిపారు. మండలంలోని సత్యవరం, కొయ్యేటిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా బ్రోమో డయోలిన్ ఎలుకల మందుతో కూడిన విషపు ఎరను 10 గ్రాముల పొట్లాలుగా కట్టి, వరి పొలాల చుట్టూ ఉన్న గట్లుపైన ఉన్న సజీవ ఎలుకల బొరియల దగ్గర ఉంచాలని చెప్పారు. మండలంలో మొత్తం 61 కేజీల బ్రోమాడియోలోన్ మందు పంపిణీ చేయబడిందని తెలియజేశారు. ఈ సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆచంట : రైతులందరూ సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పాలకొల్లు ఎడిఎ అడ్డాల పార్వతి అన్నారు. సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమం మండలంలో కోడేరు, పెనుమంచిలి, శేషమ్మ చెరువు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. మండల ఎఇఒ బి.నాగరాజు, సర్పంచి గణేశుల శేషవేణి సుబ్బారావు, జక్కంశెట్టి శ్రీరాములు, పెచ్చెటి కనకదుర్గ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వైఖరి లౌకికవాదానికి విఘాతం

కెవిపిఎస్ నాయకుల విమర్శ

భీమవరం : ఎన్నికలకు ముందు మతాల ప్రస్తావన లేని రాజకీయాలు చేస్తానని ప్రకటించి, అధికారంలోకి వచ్చి బాధ్యతాయుతమైన స్థానమైన రాష్ట్ర డిప్యూటీ సిఎంగా ఉండి మత రాజకీయాలు చేయడం, కుల, మతాల విభజనను తేవడం దుర్మార్గమని కెవిపిఎస్ జిల్లా కమిటీ విమర్శించింది. ఈమేరకు శుక్రవారం కెవిపిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల విజయ్ కుమార్, కె.క్రాంతిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు కులం, మతం లేని రాజకీయం చేస్తామని, కులమతాలకు అతీతంగా పనిచేస్తామని జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారని తెలిపారు. నేడు అధికారంలోకి వచ్చాక తన మాట మార్చారన్నారు. ప్రమాణస్వీకారంలో భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, దేశ సమగ్రతను కాపాడతానని, పక్షపాతం లేకుండా ప్రజలందరికీ న్యాయం చేస్తానని చెప్పిన ఆయన నేడు తనను తాను ఒక మత ప్రతినిధిగా, ప్రచారకునిగా ప్రకటించుకోవడం సమాజానికి మంచిది కాదన్నారు. తన స్థాయిని మరచి వ్యవహరించడం పదవిని అవమానపరచడం తప్పా మరొకటి కాదన్నారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా పనిచేయాలని వారు సూచించారు. ప్రజల మధ్య మత చిచ్చులు పెట్టాలని చూస్తే సహించమని తెలిపారు.

రఘురామకృష్ణరాజును కలిసిన ఉండి సర్పంచి

ఉండి: ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘు రామకృష్ణరాజును ఉండి గ్రామ సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అనంతరం ఎంఎల్ఎ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని అన్నారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో వార్డు సభ్యులు కమతం బెనర్జీ, ఉప్పాడ రాము, నగుడు సురేష్, దాసరి వీర కుమారి ఉన్నారు.

'రసాయన శాస్త్రం విలువైంది'

పాలకొల్లు : రసాయన శాస్త్రంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తయారవ్వాలని, తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఎబిఎస్, పిఆర్ఆర్ కాలేజీ ఆఫ్ సైన్స్ తమ్మినేని గోవిందరావు తెలిపారు. స్థానిక చాంబర్స్ కళాశాలలో కెమిస్ట్రీపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తమ్మినేని గోవిందరావు మాట్లాడుతూ భవిష్యత్తుకు ఉపయోగపడే వివిధ రకాలైన మందుల తయారీలో కెమిస్ట్రీ విభాగం ఎంతో కీలకమైన భాగాన్ని కలిగి ఉన్నదని చెప్పారు. రసాయన శాస్త్రం చదివే విద్యార్థులందరూ భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకొని మంచిగా అభివృద్ధి చెందాలని కోరారు. కళాశాల రసాయన శాస్త్ర ఇన్‌ఛార్జి యు.జానకీరామయ్య, అధ్యాపకులు వి.శేఖర్ బాబు, వి.శైలజ, ఎ.స్పందన పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ఉండి: వివాహిత అదృశ్యంపై కేసు నమోదైన సంఘటన ఉండిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఉండి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండి గ్రామానికి చెందిన అలజంగి నాగమల్లిక తన భర్త పత్రాలు, కుమార్తెతో కలిసి తన తల్లి ఇంటి వద్దనే ఉంటుందన్నారు. భర్త పత్రాలు మద్యానికి బానిసై భార్యను తరచూ కొడుతున్నాడని, ఇటీవల ఇద్దరి మధ్య మనస్పర్థలు ఎక్కువ రావడంతో రెండవ తేదీ ఉదయం కుమార్తెను తీసుకుని నాగమల్లిక బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. బంధువుల ఇళ్లవద్ద, చుట్టుపక్కలా ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం సాయంత్రం తల్లి కొండ్రోతు ప్రభావతి ఉండి పోలీసులకు ఫిర్యాదు చేయగా హెడ్ కానిస్టేబుల్ యేసయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

ప్రక్షాళనకు నోచుకోని సాగునీటి కాలువలు

మరమ్మతులకు గురైన జంగిల్ ఛానల్, అండర్ టన్నెల్
ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క
అన్నదాతలకు తప్పని కష్టాలు

నీరు లేని వరిచేను

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని గ్రామాలు సాగునీటి కాలువలకు శివారున.. మురుగు కాలువలకు ముఖద్వారంలో ఉన్నాయి. గ్రామాలకు సాగు, తాగునీటిని సరఫరా చేసే కాలువలు ప్రక్షాళనకు నోచుకోలేదు. దీంతో సార్వాసాగులో అన్నదాతలు ఇబ్బందిపడుతున్నారు. మండలంలోని గ్రామాలన్నీ సాగునీటి కాలువలకు శివారున ఉన్నాయి. అటువంటి సాగునీటి కాలువల ప్రక్షాళన చేయకుంటే శివారు ప్రాంతానికి సాగునీరందడం కష్టమే అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు తాగు, వరిచేలకు సాగునీటిని అందించే కాలువల ప్రక్షాళనకు ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాగునీటి సరఫరాకు జాప్యం..

నిడదవోలులో ప్రారంభమయ్యే నరసాపురం ప్రధాన కాలువ మొగల్తూరు వరకూ ప్రవహిస్తుంది. మండలంలోని మొగల్తూరు, పేరుపాలెం, కెపిపాలెం, రామన్నపాలెం తదితర గ్రామాల్లోని సాగు, ప్రజలకు తాగునీటికి ఆ కాలువ నీరే ఆధారం. ఈ ఏడాది వేసవికాలంలో కాలువలకు సాగునీటి సరఫరా నిలిపివేయడానికి తీవ్ర జాప్యం చేశారు. మే నెలలో 10వ తేదీ వరకూ నీటిని నిలపుదల చేయలేదు.

పంట కాలువలో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క

ప్రతిపాదనలే లేవు..

సాధారణంగా కాలువల ప్రక్షాళన వేసవిలో చేస్తారు. దీనికి భిన్నంగా ఈ ఏడాది జలవనరులశాఖ అధికారులు కాలువల ప్రక్షాళనకు ప్రతిపాదనలు చేయలేదు. దీంతో కాలువల ప్రక్షాళన ప్రశ్నార్థకంగా మారింది. కాలువల నిండా తూడు, నాచు విపరీతంగా పెరిగింది. పలుచోట్ల గట్లు బలహీనంగా ఉన్నాయి. లాకులు, అండర్టన్నెళ్లు మరమ్మతులకు గురయ్యాయి. మొగల్తూరు ప్రధాన కాలువ నుంచి తీరప్రాంత గ్రామాలకు నీటిని సరఫరా చేసే జంగిల్ ఛానల్, రామన్నపాలెంలో దర్భరేవు డ్రెయిన్‌కు ఉన్న అండర్టన్నెల్ మరమ్మతులకు గురై సాగునీరు ఉప్పుటేరు పాలవుతుంది. దానికి మరమ్మతులు లేవు. ఇదే పరిస్థితి కాళీపట్నం రెవెన్యూ గ్రామానికి సాగునీటిని అందించే జిఅండ్‌వి కాలువ, తూర్పుతాళ్లు, ఎల్‌బిచర్ల గ్రామాలకు సాగు, తాగునీటిని సరఫరా చేసే రామన్నపాలెం ఛానల్, శేరేపాలెం, కొత్తపాలెం, కొప్పర్రు గ్రామాల్లోని వరిచేలకు సాగునీటిని అందించే జిన్నూరు కాలువలో కూడా తూడు, నాచు పేరుకుపోయింది. దీంతో సార్వాలో అన్నదాతలకు సాగునీటి కష్టాలు తప్పడం లేదు.

పంచాయతీ అభివృద్ధికి కృషిచేస్తా..

కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు(చిన్న) అన్నారు. మొగల్తూరు పంచాయతీ కార్యదర్శిగా నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహించిన జి.గంగన్న యలమంచిలి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. చిన్న పాలకొల్లు రూరల్ నుంచి మొగల్తూరు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. పంచాయతీలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, అభివృద్ధికి పాటుపడతా అన్నారు. పంచాయతీ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

ఎంపిడిఒగా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ఎన్.ఉమా మహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కైకలూరు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సంఘాని వెంకటేశ్వరరావు టి.నర్సాపురం బదిలీ అయ్యారు.

ఎంపిడిఒగా స్వరాజ్ శ్రీకర్

ప్రజాశక్తి - ఆచంట

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్.స్వరాజ్ శ్రీకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఈయన ఆకివీడు ఎంపిడిఒ కార్యాలయం నుంచి ఆచంట ఎంపిడిఒ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి దిగుమర్తి సూర్యకుమారి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ఎంపిడిఒను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపిడిఒగా ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకొల్లు

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ఎన్.ఉమా మహేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు సిబ్బంది, అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన ఆకివీడు ఎంపిడిఒగా చేస్తూ పాలకొల్లుకు బదిలీ అయ్యారు. గతంలో ఈయన ఇక్కడ పరిపాలనా అధికారిగా పనిచేశారు. ఇక్కడ పనిచేస్తున్న సంగాని వెంకటేశ్వరరావు జంగారెడ్డిగూడెం ఎంపిడిఒగా బదిలీ అయ్యారు.

ఎంపిడిఒగా సుహాసిని

ప్రజాశక్తి - ఆకివీడు

ఆకివీడు ఎంపిడిఒగా దయ్యాల సుహాసిని నియమితులయ్యారు. ఆమె శుక్రవారం ఉదయం ఇక్కడ అధికార బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసిన శ్రీవాణి గతనెల 24వ తేదీన లింగపాలెంకు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఇన్‌ఛార్జి ఎండిఒగా పరిపాలనాధికారి శ్రీకర్ పనిచేస్తున్నారు. అయితే ఆయనకు ఆచంట బదిలీ కావడంతో విధుల నుంచి ఆయన విడుదలయ్యారు. పోడూరులో ఎంపిడిఒగా పనిచేస్తున్న దయ్యాల సుహాసిని ఆకివీడు ఎంపిడిఒగా వచ్చారు. అయితే ఎఒ శ్రీకర్ స్థానంలో పెనుమంట్ర ఎఒగా పనిచేస్తున్న ఓరా పూర్ణ బాబ్జి బదిలీపై వచ్చి శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

మంత్రిని కలిసిన ఎక్సైజ్ ఎఇఎస్ ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును భీమవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంటెంట్ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రికి పూల మొక్కను అందించిన వారిలో పాలకొల్లు ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐలు మహేష్, రఘులు ఉన్నారు. ప్రభుత్వ కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకారం నడుచుకోవాలని మంత్రి తనను కలిసిన సిబ్బందికి సూచించారు.

ఎంపిడిఒగా సూర్యనారాయణ

ప్రజాశక్తి - పెనుగొండ

మండల ప్రజాపరిషత్, వేలూరుపాడులో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా టి.సూర్యనారాయణ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్, పెరవలిలో పరిపాలనాధికారిగా ఎస్.రమేష్, మండల ప్రజాపరిషత్, పెరవలిలో సీనియర్ అసిస్టెంట్‌గా ఎ.వేణుగోపాల రావు బాధ్యతలు స్వీకరించారు.

కుమార్తె వివాహానికి మిత్రుల ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులు

ఉండి : కష్ట సమయాల్లోనూ అండగా నిలబడే వారే నిజమైన స్నేహితులని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. ఉండి మండలం ఎన్ఆర్‌పి అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1990-91 పదో తరగతికి చెందిన ఉండి సూర్యనారాయణ తన కుమార్తె వివాహం నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్నేహితులు మహాదేవపట్నం గ్రామంలో నివాసం ఉంటున్న ఉండి సూర్యనారాయణను తెలిసి శుక్రవారం లక్షా 8 వేల 18 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఉండి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తమ స్నేహితుడు కుమార్తె వివాహానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడనే విషయాన్ని తెలుసుకుని తనతో పాటు గెద్ద రవికుమార్, శనివారపు శ్రీనివాస్, పరిమి కాశీ విశ్వనాథ్, కోరుకొండ దుర్గారావులు సహాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. తమతో చదువుకున్న తోటి స్నేహితులు కష్టాల్లో ఉంటే సహాయం చేస్తామన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణులు విలువైన పోషక ఆహారాలు తీసుకోవాలని ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రంగారావు అన్నారు. భీమవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, దాతల సహకారంతో, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. డాక్టర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ అతి తక్కువ ఖరీదైన పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవచ్చన్నారు. ప్రతి శుక్రవారం దాతల సహకారంతో ఉచితంగా పౌష్టికాహారం అందించడం గొప్ప విశేషమని తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దాత అరేటి రాణి ప్రకాష్‌ల సౌజన్యంతో 46 మంది గర్భిణులకు గుడ్లు, అరటిపండ్లు, బ్రెడ్స్ అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

KANAKADURGA
FINAN CE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
... NIDADHAVOLU
బంగారు వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ. 10-00 గంటలకు మా బ్రాంచి ఆఫీసు నందు 2189.56 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, , Opp.Zed Labs, R.R.Peta, Eluru- 534 002. నందు వేలం వేయబడుచున్నాయి. ...
ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar-80746-56196

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

స్కూల్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటర్ మద్దాల వాసు

పాలకొల్లు రూరల్ : విద్యార్థులు ఏదైనా సాధించాలనే గోల్ పెట్టుకుని అది బలంగా నిర్ణయించుకుంటే సగం మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించినట్టేనని స్కూల్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటర్ మద్దాల వాసు తెలిపారు. ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ పూర్వ విద్యార్థి తోలేటి భవ్యశ్రీ దుర్గ వైజాగ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలోని ఓపెన్ కేటగిరిలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా భవ్యశ్రీ దుర్గకు స్కూల్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేటర్ మద్దాల వాసు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలన్నారు. స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దాల రాంప్రసాద్, ప్రిన్సిపల్ వసంత లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొని భవ్యశ్రీ దుర్గకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎపిఎంగా ప్రభుదాస్

మొగల్తూరు : ఎన్‌టిఆర్ క్రాంతిపథం ఎపిఎంగా జి.ప్రభుదాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పెనుగొండ మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎపిఎంగా విధులు నిర్వహించిన సుభాషిణి పోడూరు మండలానికి బదిలీ అయ్యారు.

ఎంపిడిఒగా రామకృష్ణంరాజు

నరసాపురం : నరసాపురం ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన జివిఎస్ రామకృష్ణంరాజు నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

సొంత భవనంలోకి సచివాలయం-4

మొగల్తూరు : మొగల్తూరులోని నాలుగవ సచివాలయాన్ని శుక్రవారం భవాని కాలనీలో ఉన్న సొంత భవనంలోకి మార్చారు. ఇప్పటివరకు స్థానిక పాతకాల సెంటర్ ప్రాంతంలో ఉన్న సొసైటీ భవనంలో నిర్వహిస్తూ ఉన్నారు. ఇప్పటి నుంచి నాలుగవ సచివాలయం పరిధిలోని ప్రజలకు భవాని కాలనీలోని సచివాలయం నుంచి సేవలు అందుతాయని సచివాలయ కార్యదర్శి అడ్డాల శ్రీనివాస్ తెలిపారు.

ఇఒపిఆర్‌డిగా నాగేంద్రకుమార్

ప్రజాశక్తి - నరసాపురం

మండల పంచాయతీ విస్తరణాధికారిగా కె.నాగేంద్ర కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కాకినాడ మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇఒపిఆర్‌డిగా పనిచేసిన జి.ఆంజనేయశర్మ ఉండ్రాజవరం మండలానికి బదిలీ అయ్యారు. ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర కుమార్‌ను పలువురు గ్రామ కార్యదర్శులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎంపిడిఒగా బేబి శ్రీలక్ష్మి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ఎంపిడిఒగా బేబి శ్రీలక్ష్మి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. శ్రీలక్ష్మి కొయ్యలగూడెం మండలం నుంచి బదిలీపై గణపవరం వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా ఉన్న సూర్యనారాయణ సఖినేటిపల్లి బదిలీ అయ్యారు. గణపవరం ఎంపిడిఒగా వచ్చిన బేబి శ్రీలక్ష్మికి మండల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా పూలమాలలతో సన్మానించారు. బదిలీ అయిన సూర్యానారాయణను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒగా రామకృష్ణంరాజు

ప్రజాశక్తి - నరసాపురం

మండల ఎంపిడిఒగా జివిఎస్.రామకృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఇప్పటి వరకూ ఉండ్రాజవరం ఎంపిడిఒగా పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో ఈయన ఇక్కడ ఎంపిడిఒ కార్యాలయ పర్యవేక్షకుడిగా పనిచేస్తూ సార్వత్రిక ఎన్నికల ముందు బదిలీపై వెళ్లారు. ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణంరాజును ఇన్‌ఛార్జి ఎంపిడిఒ, కార్యాలయ పర్యవేక్షకుడు వికె.వీరభద్రరావు, కార్యాలయ సిబ్బంది సురేశ్, పలువురు గ్రామ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి అభినందించారు.

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,

I.A. 297/2023 in

O.S. No. 317/2023

Between:

కొట్టాల పేరీపటం పిటీషనరు/ వాది

మరియు

నేతల లక్ష్మీ అండ్ అదర్స్ -రెస్పాండెంట్స్/ప్రతివాదులు

Notice to

R-1: నేతల లక్ష్మీ, W/o. (లేటు) విజయకుమార్, వయస్సు 42సం॥, హిందువు, స్త్రీ, డోర్ నెం. 5-7-14/1, 9వ వార్డు,మసీదు పేట, తాడేపల్లిగూడెం - 1, ప॥గో॥జిల్లా - AP

పై నెంబరు గ్రంధంలో పిటీషనర్/వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికినీ, మీరు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024 సం॥రం తేదీనాటికి వాయిదా వేసి యున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొత్తపల్లి ప్రసాద్
అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది: 04-10-2024 సెల్: 99634 14172

మహారాజశ్రీ సివిల్ జడ్జి - జూనియర్ డివిజన్ (ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి) వారి కోర్టులో, నర్సాపురం

O.S.57/2023

Between:

తిరుమాని వంశీకృష్ణంరాజు ...వాది

మరియు

మేకా శ్రీధర్‌చౌదరి, S/o.సత్యనారాయణ, డోరునెం.14-10-10/10, భాస్కర్ కాలేజి ప్రక్కన, నరసాపురం.

మరియు ఇద్దరు ...ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో మీరు ఒకటవ ప్రతివాది అయివున్నారు. పై నెంబరు గ్రంథము ది.21-10-2024 తేదికి వాయిదా అయివున్నది. పై నెంబరు గ్రంథములో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిన్ని మీకు అమలు జరుగనందున శ్రీకోర్టు వారు Substituted Service of Summons by way of Paper Publication ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు ది.21-10-2024వ తేదీన మీరు స్వయముగా కాని/మీ యొక్క ప్లీడరు గారి ద్వారా కాని, ఉదయం గం॥10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనియెడల సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

ఓ.ఎన్.కృష్ణ M.A.,M.B.A., M.Com., M.L.
నరసాపురం అడ్వకేటు, తణుకు-534211.
తేది.02.10.24 సెల్: 9848199440

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి : తెనాలి

ఈ.పి. 61/2022 ఇన్ ఓ.యస్.386/2012

బిట్వీన్:

కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి .....డి.హెచ్.ఆర్

ఎదిరి

తానిగుండాల లక్ష్మీ మరియు ఇతరులు ... జె.డి.ఆర్స్.

1. తాని గుండాల లక్ష్మీ (1వ జె.డి.ఆర్) భర్త జయప్రకాష్ రెడ్డి (లేటు)
2. తానిగుండాల ఉదయ ప్రకాష్ రెడ్డి (2వ జె.డి.ఆర్) తండ్రి జయప్రకాష్ రెడ్డి (లేటు)

1, 2, వారలు డోర్ నెం.20-8-9/7, సాయిబాబా గుడి వద్ద, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

3. తానిగుండాల ప్రియాంక తండ్రి విజయకుమార్ రెడ్డి డోర్ నెం. 1-10-19, చెరువు వారి వీధి, నాజరుపేట, తెనాలి.

సదరు ఈ.పి. నందు మీరు 1,2,6 జె.డి.ఆర్స్ అయి వున్నారు. సదరు పై ఈ.పి 11వ అదనపు జిల్లా కోర్టు నందు ఓ.యస్ నెం.386/2012 నందు వున్నటువంటి సొమ్మును జప్తు చేయు నిమిత్తము మీపై పై తెల్పిన ఈ.పి. పెండింగులో వున్నది. దరిమిలా సదరు ఈ.పి.లో మిమ్ములను 1, 2, 6వ జె.డి. ఆర్స్ అయిన మీకు కోర్టు వారు నోటీసులు పంపినను తీసుకొనక, జారీ అవ్వక, కాలయాపన జరుగుచున్న ందున సదరు కోర్టు వారి ఆర్డరు ప్రకారం 1, 2, 6 జె.డి.ఆర్‌పై ఆర్డర్ 21, రూల్ 52 నోటీసు మీకు పేపరు ప్రకటన ద్వారా కోర్టు నోటీసు ది. 23-10-2024 వాయిదా గలదని తెలియజేయడమైనది. సదరు వాయిదా ది. 23-10-2024 న 1, 2, 6 జెడి.ఆర్ల అయిన మీరు కాని, లేక మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పె తెల్పిన కోర్టులో ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను, కానిచో మిమ్ములను కోర్టు వారు పిలిచి మీ పరోక్షమున ఈ.పిని తీర్మానించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

వాయిదా తేది. 23-10-2024

యమ్.ఎ.హమీద్ బేగ్,
వాది తరపు న్యాయవాది,
తెనాలి తెనాలి.

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2nd Additional సివిల్ జడ్జి (Junior Division) వారి కోర్టులో,

O.S. No. 141/2024

Plaintiff: Pakanati Subbarao

Defendant: Thattukolla Krishna

To

Thattukolla Krishna S\o. Subbayya, Uppalapadu Village, Kamavarapukota Mandalam, Eluru District, Jangareddigudem JCJ.

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను సదరు దావా సంగతులు తెలిసియుండి సదరు సమన్లు తీసుకొనకుండా evade చేయుచున్నందున **Substituted Service** ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి ది. 18-10-2024 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.Siva Rama Krishna
Tadepalligudem Advocate for plaintiff
Date:30-09-2024 Tadepalligudem

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2nd Additional సివిల్ జడ్జి (Junior Division) వారి కోర్టులో,

I.A. No. 271/2024 in

O.S. No. 141/2024

Plaintiff: Pakanati Subbarao

Defendant: Thattukolla Krishna

To

Thattukolla Krishna S\o. Subbayya, Uppalapadu Village, Kamavarapukota Mandalam, Eluru District, Jangareddigudem JCJ.

పై నెంబరు దావాలో రెస్పాండెంటుకు నోటీసులు పంపినను సదరు evade చేయుచున్నందున **Substituted Service** ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు ఇచ్చి ది. 18-10-2024 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.Siva Rama Krishna
Tadepalligudem Advocate for plaintiff
Date:30-09-2024 Tadepalligudem

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,

O.S. No. 317/2023

Between:

కొట్టాల పేరీపటం -వాది

మరియు

నేతల లక్ష్మీ అండ్ అదర్స్ -ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: నేతల లక్ష్మీ, W/o. (లేటు) విజయకుమార్, వయస్సు 42సం॥, హిందువు, స్త్రీ, డోర్ నెం. 5-7-14/1, 9వ వార్డు,మసీదు పేట, తాడేపల్లిగూడెం - 1, ప॥గో॥జిల్లా - AP

పై నెంబరు గ్రంధంలో వాది గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా సమన్లు పంపినప్పటికినీ, మీరు సమన్లు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 15-10-2024 సం॥రం తేదీనాటికి వాయిదా వేసి యున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు లగాయితూ పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొత్తపల్లి ప్రసాద్
అడ్వకేట్
తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం
తేది: 04-10-2024 సెల్: 99634 14172

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.61/2017 in O.S.No.29/2011

Between:

1. కొమ్ముల భాగ్యలక్ష్మి (డైడ్)
2. కొమ్ముల బ్రహ్మానందం (డైడ్)
3. కొమ్ముల జయ వెంకట రామకృష్ణ
4. సాధనాల సుజాత
5. కటికిరెడ్డి సత్యశ్రీ ...పిటీషనర్లు/డి.హెచ్.ఆర్స్

And

1. గుత్తుల వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వరరావు
2. గుత్తుల లక్ష్మీనరసమ్మ ...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్

పై నంబరు దావాలో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారిచే ది.24.10.2024 తేదీన ఉదయం గం.10.30 ని॥ల నుండి కోర్టు ప్రాంగణంలో బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును. కావున కావలసిన వారు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి తెలియచేయడమైనది.

షెడ్యూలు : పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన మొగల్తూరు గ్రామం తాలుకా ఆర్ఎస్.నంబర్లు 680/1 మెట్ట భూమి Ac.4-21లోని, Ac.0-14 సెంట్లలో తూర్పు వైపు Ac.0-07 సెంట్లు అనగా 339-00 చ॥గజముల స్థలంలో ఈ క్రింది హద్దుల మధ్య గల స్థలంకు హద్దుల వయనం.

తూర్పు: కడలి పరసురాముడు గారి ఇంటి స్థలం.
పడమర: కవురు సూర్యాకాంతం గారి ఇంటి స్థలం.
ఉత్తరం: కవురు కుటుంబరావు గారి ఇంటి స్థలం.
దక్షిణం : రోడ్డు

పై హద్దుల మధ్య మెట్ట భూమి స్థలం యావత్తు ఈజిమెంట్ హక్కులతోను
అమీనా వాల్యూ రూ.15,00,000
డిక్రీదారుని వ్యాల్యూ రూ.10,00,000
కోర్టు ఉత్తర్వుల ప్రకారం

పాలకొల్లు పి.డి.ఎస్.వి.బాలాజీ B.Com, B.L.
ది.03-10-24 ఎస్.జ్యోతి, M.B.A., LLB
అడ్వకేట్స్. పాలకొల్లు.
సెల్: 94904 33732